NAME :- MALLEPAKA BHARATH
FATHER :- ILAIAH
VILLAGE :- INUGURTHY
MONDAL :- KESAMUDRAM
District :- WARANGAL - 506112

మా ఇంటికి 19-05-2008 సాయంత్రం నాగమల్లేశ్వర్
రావు సార్ ఫోన్ చేశారు. 20-05-2008 ఉదయం వరకు
ఫౌండేషన్‌ను చేరుకోవాలని చెప్పారు. అదే విధంగా నేను
హైదరాబాద్‌కి ఉదయాన్నే వచ్చాను. 20-05-2008 ఉదయం
ఫౌండేషన్ యందు ప్రవేశించాను. అప్పుడు రాఘవ సార్
టూటర్‌గా ఉన్నారు. మా మామయ్యకు ఫౌండేషన్ వివరాలు
వివరంగా చెప్పారు. తరువాత ప్రకటన ఉన్న హాస్టల్ లో
షిఫ్ట్ చేశాము. ఆ రోజు నుండి స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు
ఫౌండేషన్ వారు ఏర్పాటు చేశారు. అంతకు ముందు
నాకు ఇంగ్లీషు సరిగా మాట్లాడరాదు కాని ఫౌండేషన్‌లోని
స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు విన్న తరువాత చాలా బాగా
అనిపించింది. స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు. ఇంగ్లీషు మీద బాగా
ఉత్సు పెంచాయి. జూన్ 2 నుండి కాలేజీకి వెళ్ళడం
మొదలైంది. ఈ విధంగా మొదటి సంవత్సరం ప్రారంభం
అయింది. ఈ అంతా చాలా బాగా జరిగింది. కాని
నన్ను సెక్షన్ మార్పులు చాలా బాధ పెట్టాయి. చాలా
కష్టాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. మొదటి సంవత్సరం
యందు చాలా సంఘటనలు అంటే రాఘవ సార్ మరియు
కిషోర్ సార్ వెళ్ళిపోవడం జరిగింది. మొదటి సంవత్సరం
యందు నాకు తక్కువ మార్కులు వచ్చాయి కానీ నేను
ఇంప్రూవ్‌మెంట్స్‌లో పెంచుకున్నాను. మొదటి సంవత్సరం
యందు నాకు చాలా కష్టంగా అనిపించేది. సమయం
సరిపోయేది కాదు. మొత్తంగా చెప్పాలంటే మొదటి
సంవత్సరం కొంచెం కష్టంగా గడిచిపోయింది.

మొదటి సంవత్సరం యందు నేను చాలా విషయాలను
నేర్చుకున్నాను. ముఖ్యంగా ఇతరుల ప్రవర్తన గురించి
చాలా బాగా అర్థమైంది. సమాజం గురించి చాలా
విషయాలు తెలిసాయి. నేను ఈ ఫౌండేషన్ లో చేరిన
తరువాత నా యందు చాలా మార్పులు వచ్చాయి.
నేను మరియు నా ఆలోచన విధానాలు చాలా మారి
పోయాయి. నాకు అన్ని మంచి అలవాట్లు అలవడ్డాయి
నేను మొదటి సంవత్సరం ఇతరులతో ఎక్కువగా మాట్లాడలేక
పోయాను. చాలా బిడియంగా అనిపించింది. నాలో
ముఖ్యంగా ఇతరులతో కలసి మెలసే గుణం కొంచెం దూరం
అయినట్లుంది. ఈ ఫౌండేషన్ యందు నేను చాలా
విషయాలు నేర్చుకున్నాను. నేను జనరల్ విషయాల
యందు వీక్. కాని సెలవుల సమయాలలో జనరల్
విషయాలు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తా ప్రయోజను.
నాకు డిబేట్ అంటే భయం ఎందుకంటే డిబేట్ ఉండేది
శనివారం సాయంత్రం. మరుసటి రోజు తరువాత
పరీక్ష ఉంటుంది. ఆదివారం ఒక రోజు మొత్తం
నాకు నచ్చేట్టుగా సరిపోయేది కాదు. డిబేట్ కి
ప్రిపేర్ అవ్వాలి. ఇలా చాలా కష్టంగా అనిపించేది
ఇదే డిబేట్ ద్వితీయ సంవత్సరం యందు కూడా
వదలలేదు. ద్వితీయ సంవత్సరం యందు నేను
చాలా కష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. ఎందుకంటే
నేను ఇంప్రూవ్‌మెంట్ లో చాలా మంచి సంపాదించాను.
అందువల్ల నన్ను మంచి సెక్షన్ యందు ఉంచారు.
ఇది జూలై వరకు సాగింది. జూలై యందు
ఫీజులు కట్టాలని కాలేజి వాళ్ళు ఒత్తిడి తెచ్చారు.

దాంతో సార్ వచ్చి ఫీజులు చెల్లించాడు కాని నేను I.C. సెక్షన్ లో ఉండుటకు సరిపడ ఫీజు మాత్రం కట్టలేదు నన్ను రెగ్యులర్ సెక్షన్‌కు పంపించారు. దాంతో మొదలైంది నా కష్టాలు. నాలాంటి స్నేహితులు వారి తెలుగు క్లాసులో పాఠాలు అన్నీ అయిపోయాయి కాని మా రెగ్యులర్ సెక్షన్‌కు మాత్రం సిలబస్ కాలేదు. oragemic chemitry అంతా అలాగే వదిలేసారు. ఇలా సెకండ్ ఇయర్ మొత్తం గడిచిపోయింది. పబ్లిక్ పరీక్షలు వచ్చాయి రాసాము మంచి మార్కులు కూడా సాధించాము. మొదటి సంవత్సరం కంటే రెండవ సంవత్సరం యందు చాలా కష్టాలు ఎదుర్కొవలసి వచ్చింది. ఇది ముఖ్యంగా కంపీటేటివ్ పరీక్షల దృష్ట్యా.

రెండవ సంవత్సరం యందు రవిసార్ మరియు శాస్త్రి పండిట్ ట్యూటర్‌గా ఉన్నప్పుడు బయటకి చాలా సార్లు వెళ్ళాము. బయటికి వెళ్ళినప్పుడు చాలా సంతోషంగా ఉండేది. మొదటి సంవత్సరం యందు మొదటి సారి రాఘవసార్ బయటికి తీసుకెళ్ళారు. అప్పుడు గోల్కొండ కోట మరియు నెహ్రు జూలాజికల్ పార్క మరియు బిర్లా మందిరం ఇలా అన్నీ చూశాము కాని శిల్పారామం మాత్రము పోలేదు. ఎందుకంటే అప్పటికే టైము అయిపోయింది. రెండవ సంవత్సరం యందు శీతాకాలం యందు క్రిష్ణకాంత్ పార్కకి వెళ్ళడం చాలా బాగా అనిపించేది. ఉదయం క్రిష్ణకాంత్ పార్కులో పరుగెత్తడం చాలా బాగా అనిపించింది.

రెండవ సంవత్సరం ప్రిన్సిపాల్ గారి ...
ఉన్నాను కాని ఇద్దరికి [redacted] బాగా ఉంది.
రెండవ సంవత్సరం యందు రవి సార్ ట్యూటర్‌గా
ఉన్నప్పుడు మగధీర సినిమాకు వెళ్ళాం. ఆ
సినిమా చాలా బాగుంది. మొదటి సంవత్సరంలో
రాఘవ సార్ ఉన్నప్పుడు కొత్త బంగారు లోకం సినిమాకు
వెళ్ళాము. ఇది కూడా చాలా బాగుంది. చక్రధర్
సార్ వచ్చినప్పుడు మేము చాలా సంతోషంగా
గడిపాము. చక్రధర్ సార్ మమ్మల్ని పోటీలు మరియు
వీడియోలు కూడా తీసారు. రెండవ సంవత్సరం
యందు నాకు ముఖ్యంగా నచ్చింది. వరదలు
వచ్చి కొన్ని ప్రాంతాలు మునిగిపోయాయి. అప్పుడు
వరదబాధితులకు సహాయం చేయుటకు
NTR ట్రస్ట్ భవన్ వారు మమ్మల్ని పిలిచారు.
మేము దుప్పట్లు, చీరలు, ఆహారాలు అన్నీ
ప్యాక్ చేసాము. అందుకు ఫలితంగా నాకు
వారికి మరియు మా యొక్క ఫ్రెండ్స్‌కు
అధ్యక్షుడైన జగన్ సార్‌కు దృష్టాంతాలు అని
బిరుదు ఇచ్చారు. రవీంద్రభారతి యందు
గవర్నర్ చేతుల మీదుగా బహుమతి
ప్రదానం చేసారు. ఇది మాత్రం నా జీవితంలో
మరిచిపోలేని సంఘటనలు.

నాకు సంగీతం అంటే చాలా ఇష్టం. వినీత్ సార్ పెళ్ళి సందర్భంగా మాకు పార్టీ ఇచ్చారు. వినీత్ మాకు చాలా ఆటలు పెట్టారు మరియు పాటలు పాడించారు. చాలా సంతోషంగా గడిచిపోయింది. ఈ ఫౌండేషన్ ఒక వరం వంటిది

ఈ ఫౌండేషన్ కానీ లేకపోయి ఉంటే నా జీవితం అందులో ఇన్ని మధుర క్షణాలు ఉండేవి కావు. గొప్ప గొప్ప వ్యక్తులను కలవడం ఇలా వారి నుండి అనుభవాలను మాకు తెలియజేయడం ఇలా చాలా విషయాలు తెలిసేవి. ముఖ్యంగా జీవితం ఎలా ఉండాలి అని మాత్రం ఈ ఫౌండేషన ముఖ్యంగా నేర్పింది. మిగిలిన ప్రాంతాలు చదివిన జీవితం గురించి ఇన్ని విషయాలు మాత్రం తెలిసేవి కావు. ఇది మాత్రం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ ఫౌండేషన్కి ఎంతో ఆరోగ్యాల చేసింది మాత్రం ఒక చెట్టు అదే నాకు ప్రేరణ కలిగించింది. ఒక చెట్టును చూసి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను ఇంకా చాలా విషయాలు కూడా నేర్చుకుంటాను. ఇంతటితో ఉంటాను.

బాయ్.....